
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 21 | జూన్ | 2025 ◆ పేజీలు : 6

### కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అండగా ఉంటా...
## ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా...

- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- చుంచుపల్లి మండలంలో విస్తృత పర్యటన
- కాంగ్రెస్ ముఖ్య నాయకులతో ఆత్మీయ సమావేశాలు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అండగా నిలుస్తానని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని

మిగతా 2 లో...

### పంచాయతీ ఎన్నికల్లో జయకేతానికి...
# పునాదులు మీరే...



- ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలు
- మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి
- కల్లూరు మండలంలో ఇందిరమ్మ లబ్ధిదారుల పట్టాలు పంపిణీ చేసిన రెవెన్యూ మంత్రి
- కల్లూరు మున్సిపాలిటీగా ఘన కీర్తిని చాటింది మంత్రి శీనన్న,మట్ట దయానంద్

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

**కల్లూరు, జూన్ 20 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పూరి గుడిసె పేదోడికి ఇందిరమ్మ ఇల్లు అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం కల్లూరు పట్టణంలోని డిఎంపి ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ ఆధ్వర్యంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బ్రహ్మరథం పట్టారు అనంతరం మంత్రి మాట్లాడుతూ

మిగతా 2 లో...



### విపత్తుల నిర్వహణకు
## పకడ్బందీగా సన్నద్ధం కావాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

- 3 నెలల పాటు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు జిల్లాలో స్టేషన్ చేసే విధంగా చర్యలు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను గుర్తించాలి
- విపత్తుల నిర్వహణపై ఎన్డిఆర్ఎఫ్ బృందం, సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** విపత్తుల నిర్వహణకు పకడ్బందీగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్

మిగతా 2 లో...

## పంచాయతీ కార్యదర్శికి మెమో జారీ చేసిన ఎంపీఓ

**ప్రజాజ్యోతి వార్త కథనానికి స్పందన**

**బోనకల్,జూన్ 20,(ప్రజాజ్యోతి ):** మండలంలోని పెద్దబీరవల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి తలపుల రాముకు మండల పంచాయతీ అధికారి వివిఎస్ శాస్త్రి శుక్రవారం మెమో జారీ చేశారు,గురువారం ప్రైవేటు పనులకు పంచాయతీ ట్యాంకర్ శీర్షికన ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికల్లో ప్రచురితమైన వార్త కథనానికి ఎంపీఓ వీవీఎస్ శాస్త్రి స్పందిస్తూ పెద్దబీరవల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగం,తన విధులను నిర్వహించుటలో విఫలం కావడంతో పంచాయతీ కార్యదర్శి రాముకు మెమో జారీ చేశారు,గ్రామ పంచాయతీ విధుల నిర్వహణలో విఫలం కావడంతోపాటు పంచాయతీ టాంకర్లను ప్రైవేటు వ్యక్తులకు, ప్రైవేటు పనులకు పంపిస్తూ వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడం,పంచాయతీ అవసరాలకు

మిగతా 2 లో...


ప్రజాజ్యోతి

19 Jun 2025 - Page 3

ప్రైవేట్ పనులకు పంచాయతీ ట్యాంక

- గుట్టు చప్పుడు కాకుండా నడుపుతున్న పంచాయతీ కార్యదర్శి
- ప్రశ్నించిన వారిపై విడ్డూరంగా సమాధానమిస్తున్న సదరు పంచాయతీ కార్యదర్శి
- సదరు పంచాయతీ కార్యదర్శి పై అధికారులు చర్యలు తీసుకునేనా?

బోనకల్,జూన్ 18,(ప్రజాజ్యోతి) : [illegible]

## ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

(మొదటి పేజీ తరువాయి...)

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని నందాతండా, ధన్ బాద్, గౌతంపూర్, రుద్రంపూర్, పెనగడప గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశాలకు హాజరయ్యారు. మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, పెదబాబు, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితర కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎంపీ మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దగా పడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే విధంగా మేనిఫెస్టోను రూపొందించడమే కాక వాటిని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమాల్లో.. చుంచుపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు అంతోటి పాల్, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకుడు జేవిఎస్. చౌదరి, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, టెలికాం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, ఆర్టీఏ బోర్డు సభ్యులు బాదర్ల జోషి, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, ఎస్ పితాంబరం, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, తలుగు అనిల్, రావి రాంబాబు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ శ్రేణులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శికి మెమో జారీ చేసిన ఎంపీఓ

(మొదటి పేజీ తరువాయి...)

ఉపయోగించకుండా ప్రైవేటు వ్యక్తుల పనులకు ట్యాంకర్ ను ఉపయోగించినట్లు తమ దృష్టికి రావడంతో వారికి మెమోలు జారీ చేసినట్లు ఎంపీఓ తెలిపారు.నిర్దేశించిన సమయంలో సంజాయిషి తెలపకుండా జాప్యం జరిగిన యెడల కార్యాలయం నందు గల నివేదికల ప్రకారం జిల్లా పంచాయతీ అధికారికి తదుపరి చర్యల నిమిత్తం పంపించనున్నట్లు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పెన్షన్ విధానాలను వ్యతిరేకంగా ఈనెల 23న పెన్షనర్ల నిరసన



**సత్తుపల్లి జూన్20(ప్రజా జ్యోతి):** పెన్షనర్లను విభజించి, పాలించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఈనెల 23న ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పిలుపునిచ్చింది. ఆ సంఘం శుక్రవారం సత్తుపల్లి లోని కార్యాలయంలో కేశవరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించింది.కొత్త పెన్షన్ విధానాన్ని బిల్లు రూపంలో పార్లమెంటులో 2025లో ప్రవేశ పెట్టిందని,అది చట్టంగా మారి పెన్షనర్ల ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నదని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.పెన్షనర్లను కొత్త పాతవిగా విభజించి నిర్ణయాలను తీసుకునే అధికారాన్ని కేంద్రం హస్తగతం చేసుకుంటున్నదని,దీన్ని నిరసిస్తూ ఈ నెల 23న దేశవ్యాప్త నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. కేంద్ర విధానాలను అడ్డుకోక పోతే భవిష్యత్తులో రాష్ట్రప్రభుత్వం కూడా ఇదే విధానాలను అనుసరించే ప్రమాదం ఉన్నదని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.సత్తుపల్లిలో నిర్వహించే కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన కేంద్ర, రాష్ట ప్రభుత్వాలకు తెలియచేయాలని సమావేశం లో పసల్గొన్న నాయకులు కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్తుపల్లి యూనిట్ నాయకులు కేశవరెడ్డి, రామిశెట్టి సుబ్బారావు,కమలకుమారి,అద్దంకి వెంకటరత్నం, సాంబశివరెడ్డి, ఏయస్. ప్రకాశరావు, బోడేపూడి బాబు,బూరుగు దాసు,మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనానికి పునాదులు మీరే





(మొదటి పేజీ తరువాయి...)

రానున్న పంచాయతీ ఎన్నికల్లో పునాదులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులేనని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి వెళ్లాయని గత 12 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు గూడు లేక ఒకే కుటుంబంలో మగ్గుతూ మూలుగుతూ ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమై తగాధల రూపాన ఇచ్చిన నేడు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు సొంత స్థలములో కట్టుకునే విధంగా ప్రభుత్వం చేపట్టిన గొప్ప పథకమని భారత దేశ చరిత్రలోనే మరి ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన అభివృద్ధి పథకాలు అనేకమై ప్రజల ముంగిట్లోకి ఉన్నాయని ఏ ఊరు పోయినా ఏ వాడ వెళ్లిన మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలు బ్రహ్మరథం పట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పునాదులుగా ప్రజలు నిలవడం అభివృద్ధి పథకాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క నిరుపేదకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు ఎమ్మెల్యేలు మంత్రులు సైతం ప్రజల హృదయాల్లో నిలిచి ఉన్నారని సత్తుపల్లి నియోజకవర్గంలో మరి ఎన్నడు లేని విధంగా సత్తుపల్లి నియోజకవర్గ చెల్లెమ్మ శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ చేస్తున్న అభివృద్ధి పథకాలు తెలంగాణ రాజధానికి వచ్చి సత్తుపల్లికి కావాల్సిన నిధులను ఇందిరమ్మ ఇండ్లను అభివృద్ధి కావాల్సిన ఆర్థిక వనరులను సైతం తీసుకొని వచ్చి సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అటు డాక్టర్ గా ఇటు ప్రజలకు తోడుగా ఉంటూ నిత్యము సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా అలసట చెందక ప్రజల వద్దకే వెళ్లి వాళ్ళ కష్టాలను తెలుసుకొని నియోజకవర్గంతో ఇరువురు దంపతులు మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఐదు మండలాల్లో చుట్టి ప్రజానాడిని తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను నేరుగా నిరుపేదలకు చేరేలా ముందడుగు వేయటం ఎంతో అభినందనీయమని మనం చేస్తున్న అభివృద్ధిని చూసి మరి కొందరు ఓరువలేక మన మధ్యన సిచ్చు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు కానీ వాటిని ఏ ఒక్కరు కూడాను స్వాగతించక వాటిని తొక్కి వేయాలని కాంగ్రెస్ అంటే ప్రజలు ప్రజలంటే మనము అనే దృఢ సంకల్పంతో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ముందడుగు వేసి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం జయభేరిని ఎగరవేయాలని తమ సత్తాను చాటాలని కల్లూరు మండల కార్యకర్తలు జోష్ నింపారు.అనంతరం మట్ట దయానంద మాట్లాడుతూ కల్లూరు మున్సిపాలిటీగా ఘన కీర్తిని తీసుకొని వచ్చింది మన మంత్రి పొంగులేటి శీనన్న మన అందరి కోరిక మేరకు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న మున్సిపాలిటీని నేడు కల్లూరికి తీసుకువచ్చి కల్లూరు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని అందుకు నేడు కల్లూరు మండల కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు బ్రహ్మరథం పట్టి స్వాగతించటం అందుకు నిదర్శనమని ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ మువ్వ విజయబాబు,కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజాదేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోట్రు అర్జున్‌రావు,మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,భాగం ప్రభాకర్ చౌద రి, ఆ ళ్ల కుంట నరసింహారావు,కుక్కా రానా,కర్ణాటి రామకృష్ణారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే సొంతింటి కలకు శ్రీకారం ... డాక్టర్ మట్టా.



**సత్తుపల్లి జూన్20(ప్రజా జ్యోతి).** నిరుపేదలు సొంత ఇంటి కల నెరవేరాలన్నా,అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే అది సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. శుక్రవారం వేంసూర్ మండలం కల్లూరుగూడెం గ్రామానికి చెందిన 25 మందికి ఇటీవల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో వాటి పట్టాలను పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్ల నుండి సొంతింటి కల గానే మిగిలిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాల లోపే ఎలక్షన్ లో ఇచ్చిన హామీలే కాకుండా,ఇవ్వని హామీలు కూడా అమలు పరుస్తూ నిరుపేదలకు అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, నిరుపేదలకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేసి రాష్ట్ర అభివృద్ధిలో ముందు ఉంచుతున్నారని వారికి ధన్యవాదాలు తెలియజేశారు. మంజూరైన ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని,రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులందరికీ కచ్చితంగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. రాష్ట్ర మంత్రులు భవిష్యత్తు ఆలోచనతోటి నిరుపేదలకు చక్కటి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ,ఆనంద్ బాబు,గాదె చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు,కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, రఫీ,యూనిస్,రామారావు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విపత్తుల నిర్వహణకు పకడ్బందీగా సన్నద్ధం కావాలి

(మొదటి పేజీ తరువాయి...)

కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి విపత్తుల నిర్వహణపై ఎన్డిఆర్ఎఫ్ బృందం, సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 3 నెలల పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు స్టేషన్ లో ఉండేలా చర్యలు చేపట్టి, అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా అధికారులు పూర్తి చేయాలని తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్ లను ముందుగా గుర్తించాలని, అవసరమైన పక్షంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లను కూడా రిహాబిలిటేషన్ సెంటర్ గా ఏర్పాటు చేయాలని, ఏ ప్రాంతం ప్రజలను ఏ సురక్షిత ప్రాంతానికి తరలిస్తారు అనే విషయమై మ్యాపింగ్ చేసి సోమవారం నాటికి వివరాలు అందించాలని అన్నారు.వాతావరణ శాఖ నుంచి వరద ముప్పు ఉందని హెచ్చరిక రాగానే జిల్లాలో హెలికాప్టర్ అందుబాటులో పెట్టుకోవాలని, వరద సమయంలో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు, జేసిబి , క్లినింగ్ ఎక్విప్మెంట్ మొదలగు సామాగ్రి డివిజన్, గ్రామం వారీగా అందుబాటులో పెట్టాలని అన్నారు.వరద తర్వాత పారిశుధ్య నిర్వహణకు సంబంధించి సిబ్బంది, జవాన్ లను ఇళ్ల వారీగా కేటాయించాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన బ్లాంకెట్, బట్టలు, ఆహార సామాగ్రి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సిద్ధం చేసుకోవాలని అన్నారు.విపత్తుల సమయంలో ప్రజలు ప్యానిక్ కాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, జిల్లా యంత్రాంగంతో ఎలా సహకరించాలి వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ప్రతి మండలంలో విపత్తు నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉంచుకోవాలని, వాటి పనితీరు ఒక్కసారి చెక్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సన్నద్ధం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఎన్డిఆర్ఎఫ్ బృందం కమాండర్ ఎస్. గౌతం, ఏ.ఎస్.ఐ మద్దిలేటి, హెడ్ కానిస్టేబుల్స్ జగదీష్, సురేష్ కుమార్, కానిస్టేబుల్స్ రియాజుద్దీన్ , కె. జనార్ధన్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇమ్యునైజేషన్ అధికారి అధ్యక్షతన మిషన్ ఇంద్రధనస్సు యోగ డే

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం ఖమ్మం జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి అధ్యక్షతన మిషన్ ఇంద్రధనస్సు, యోగ డే, డయేరియాను ఆపండి కార్యక్రమాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం శుక్రవారం జూన్ 2025 ఐడిఓసి ప్రేరణా సమావేశం మందిరం నందు ఉదయం 10:30 గంటలకు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ చందు నాయక్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జూన్ 23 నుండి 30వ తేదీ వరకు జరగనున్న మిషన్ ఇంద్రధనస్సు ప్రత్యేక కార్యక్రమానికి ముందస్తుగా జిల్లా స్థాయిలో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశంలో మిషన్ ఇంద్రధనస్సు 5.0 లోని ప్రధాన లక్ష్యా




లైన గర్భిణీ స్త్రీలు మరియు 0 టు 5 సంవత్సరాలు వయసుగల పిల్లలకు 100% టీకా కవరేజ్ సాధించే దిశగా వ్యూహాలు రూపొందించబడ్డాయి మిగిలిన విడిపోయిన వంచితులైన పిల్లలను గుర్తించేందుకు ఇంటింటా సర్వేలు నిర్వహించనున్నారు వలస కుటుంబాల పిల్లలను ప్రత్యేకంగా గుర్తించి తీకావేయడం లక్ష్యంగా ఉంది. ఈ కార్యక్రమంలో అవగాహన కోసం గోడపత్రికలు గ్రామసభలు వంటి ప్రచార పద్ధతులు వాడాలని నిర్ణయించబడింది. యాక్షన్ ప్లాన్ తయారు చేయడం ఫీల్డ్ సిబ్బందికి ముందస్తు శిక్షణ కల్పించడం వంటి అంశాలపై సమీక్ష జరిగింది అదనంగా వేసవి, వర్షాకాల లలో వ్యాపించే వ్యాధులు వంటి డయేరియా డిహైడేషన్ తీవ్రమైన విరోచనాలు నివారణ కోసం ప్రజలు అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించనున్నారు ఓ.ఆర్.ఎస్., జింక్ టాబ్లెట్లు ప్రాథమిక చికిత్స విధానాలపై ప్రజలకు సమాచారాన్ని అందించనున్నారు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్వాడి కేంద్రాలలో పాఠశాలలలో ఓఆర్ఎస్ కార్నర్లు ఏర్పాటు చేస్తున్నారు దోమ కాటు ద్వారా వ్యాపించే మలేరియా డెంగు చికెన్‌గున్యా ఫైలేరియా మెదడువాపు జబ్బులు రాకుండా దోమల నివారణ పద్ధతులు మరియు ఫస్ట్ హౌస్ సర్వే ఫ్రైడే ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టనున్నారు, యోగ డే సందర్భంగా శనివారం 2025 జూన్ 21 ప్రధానమంత్రి మోడీ ప్రత్యక్ష సందేశాన్ని ఉదయం 6 నుంచి 7 గంటల వరకు ప్రసారమవుతుంది తదుపరి ఆరోగ్య కేంద్రాలు అన్నిటిలో యోగా కార్యక్ర మాలు నిర్వహించబడతాయి, ఈ సమావేశంలో ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ రామారావు, అదనప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బిందుశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు డి.వి.ఎల్.ఎం రమణ కూడా పాల్గొన్నారు ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి హెల్త్ సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎల్డి కంప్యూటర్లు హాజరయ్యారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి,ఖమ్మం.దీని ప్రతిని అన్ని దిన పత్రికలకు ప్రచురణార్థం జిల్లా పౌర సంబంధాల అధికారి ద్వారా పంపనైనది.

## ఎస్సై గా పదోన్నతి పొందిన పోలీస్ అధికారిని అభినందించిన కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లోని పలు పోలీస్ స్టేషన్లలో వివిధ హోదాలలో భాధ్యతలు నిర్వహించి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై) గా భాధ్యతలు నిర్వహిస్తూ.. (ఎస్సై) సబ్ ఇన్స్‌పెక్టర్ గా పదోన్నతి పొంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ పై వెళ్తున్న యం.సూర్యనారాయణ, యం.కమలాన్ బేగ్ , విఆర్ రాఘవయ్య ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాల లను సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, జూన్ 20 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని బోదులబండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంతు నరేంద్ర సూచించారు. మండలం లోని బోదులబండ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చల్లగుండ్ల కృష్ణమూర్తి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు పలకలు, నోట్ బుక్స్, కంపాక్స్ బాక్స్ లు అందించారు.' శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాత చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. అనంతరం స్థానిక హెల్త్ కమ్యూనిటీ సెంటర్ కు సీలింగ్ ఫ్యాన్ ను అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడారు... ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలో అభివృద్ధి లో గ్రామస్తులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలో అభివృద్ధి లో గ్రామస్తులు బాగస్వామ్యులు కావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దాత చల్లగుండ్ల వెంకటరామయ్య, అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయురాలు వై.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా యడ్లపల్లి సంతోష్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి శుక్రవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశం లో యడ్లపల్లి సంతోష్ ని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించారు.జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ మరియు జాతీయ ఇంచార్జీ కృష్ణ అల్ల ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఖలీద్ అహ్మద్ సూచనమేరకు నియమికం జరిగినట్లు తెలిపారు.యడ్లపల్లి సంతోష్ రాజకీయ ప్రస్థానం2012 – 2014 ఎన్ ఎస్ యు ఐ ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్ 2014 – 2018 ఎన్ ఎస్ యు ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు 2018 – 2020 ఎన్ ఎస్ యు ఐ నేషనల్ సెక్రెటరీ 2020– 2024 ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచే శారు.తన సేవలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన యడ్లపల్లి సంతోష్ జాతియ నాయకత్వానికి మరియు రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.తన సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో అండగా నిలిచిన జిల్లా యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దళితులపై అగ్రవర్ణాల మూకుమ్మడి దాడి దుర్మార్గచర్య

- **ఫిర్యాదుచేసిన కామేపల్లి పోలీసులు పట్టించుకోకపోవడం దారుణం**
- **దాడిచేసిన వారిపై అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలి**
- **మాదిగహక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, మాదిగ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టె గురుమూర్తి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక దళితులపై అగ్రవర్ణాల మూకుమ్మడిదాడి దుర్మార్గచర్య అని, దాడిచేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసి కఠి నంగా శిక్షించాలని మాదిగహక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, మాదిగ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టె గురుమూర్తి డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్క్లబ్లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కామెపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో మాదిగ కులానికి చెందిన పేదలైన చిప్పలపల్లి అచ్చయ్య, పిచ్చయ్య అన్నదమ్ములకు 12.30ఎకరాల ఇనాం భూమిని ఇచ్చారు. అందులో కొంత భూమి అమ్ముకోవడం, కొంత ఆక్రమణకు గురికావడం జరిగిందని వారు ఆరోపించారు. అందులో చిప్పలపల్లి శ్రీనివాసరావు తన తండ్రికి ఇచ్చిన 34 కుంటల భూమిని జూన్ 14న ఉదయం 10గంటల సమయంలో బాగుచేసుకుంటుండగా మాదిగోడా మా భూముల పక్కన నీకు భూమి ఎక్కడుందిరా అంటూ పేరుతో నానా భూతులు తిడుతూ.. కులం తక్కవ నా కొడుకుల్లారా అంటూ అగ్రకులానికి చెందిన దమ్మాలపాటి సత్యం, దమ్మాలపాటి అచ్చయ్య, దమ్మాలపాటి చిన్న వెంకన్న, గుజ్జలపుడి రాంబాబు, పంతంగి శ్రీను, వంకాయలపాటి సత్తమయ్య, శివరాత్రి రామారావు, పంతంగి పార్వతి లు చిప్పలపల్లి శ్రీనివాసరావుపై గడ్డపార, కర్రలతో దాడిచేసి కాలు ఇరగ్గొట్టారన్నారు. శ్రీనివాసరావు భయంతో ఇతరుల సాయంలో స్థానిక కామేపల్లి పోలీస్ స్టేషన్లో మధ్యాహ్నం ఫిర్యాదుచేసిన పట్టించుకోలేదన్నారు. సాయంత్రం 6గంటల సమయంలో శ్రీనివాసరావు తమ్ముడు ఆటో డ్రైవర్ చిప్పలపల్లి ఆనందరావును కొట్టారు. మరలా ఫిర్యాదుచేసిన పోలీసులు పట్టించుకోలేదన్నారు. మరుసటి రోజు జూన్ 15న మా వాళ్ళను ఎందుకు కొట్టారని అడిగినందుకు రేణుక, లక్ష్మి, ఈశ్వరమ్మ లను కూడా విచక్షణారహితంగా కర్రలతో మూకుమ్మడిగా దాడిచేస్తూ నానాబూతులు తిట్టుకుంటూ కొట్టారని బాధితులు ఆవేధనను వ్యక్తంచేశారు. జిల్లా అధికారులు విచారణచేసి దాడిచేసి గాయపరిచిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఎస్సీ ఉపకులాల జేఏసి తెలంగాణ అధ్యక్షులు గవరవరపు డేవిడ్ రాజు, దండోరా జిల్లా అధ్యక్షులు దుప్పెల్లి శ్రీను, ఆర్పిఐ పార్టీ రాష్ట్ర నాయకులు నకిరికంటి సంజీవరావు, పరిశాల వెంకన్న, కొండ వెంకన్న, చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇటికల లత, బాధితులు పాల్గొన్నారు.

## బండి కుటుంబానికి మంత్రి పొంగులేటి పరామర్శ





**సత్తుపల్లి జూన్20(ప్రజా జ్యోతి) :** పట్టణానికి చెందిన బండి కేశవరెడ్డి వారి కుమారుడు మార్దెవ్ వెంకటేశ్వరరెడ్డి ఇటీవల మృతి చెందినారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, మాజీ సర్పంచ్ మంద పాటి ముత్తారెడ్డి, మురళి రెడ్డి, కమల్ పాషా, గాదె చెన్నారావు గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- పిడిఎస్యు జిల్లా నాయకులు అశోక్,కార్తీక్



కారేపల్లి,జూన్ 20, ప్రజా జ్యోతి :కార్పొరేట్,ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి,అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు ఆధ్వర్యంలో కారేపల్లి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా పిడిఎస్యు జిల్లా నాయకులు అశోక్ కార్తీక్ లు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, దానికి నిదర్శనమే పాఠశాలలో అధిక ఫీజులు దోపిడి,అనుమతులు లేని పాఠశాలలని అన్నారు.ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ అనుమతులు లేకుండా కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా అనేక బ్రాంచీల పేరిట పుట్టుకొస్తున్నాయని అన్నారు. ఈ–టెక్నో, ఐఐటి,ఒలింపియాడ్ లాంటి తదితర పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని అన్నారు. టెక్స్ట్ బుక్ బుక్స్,నోట్ బుక్స్,టై,షూ పాఠశాలలోనే అమ్ముతూ మరో విధంగా దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వ అనుమతి లేకుండానే ఎలాంటి రక్షణ లేనటువంటి భవనాల్లో హాస్టల్స్ నిర్వహిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,పాఠశాలల్లో ఆట స్థలాలు లేకపోవడం వల్ల విద్యార్థులకు మానసిక వికాసం దెబ్బతింటుందని అన్నారు.వీటిపైఅధికారులు స్పందించి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై విచారణ చేపట్టాలనికోరారు.ఈకార్యక్రమంలో పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వి.రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టోని జన్మదిన వేడుకలు

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్



కారేపల్లి, జూన్ 20, ప్రజా జ్యోతి : సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు మేదర టోని జన్మదిన వేడుకలు శుక్రవారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి స్వీట్లు పంచుతూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో మనశ్శాంతిగా జీవించాలని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని దీవించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అడ్డగోడ ఐలయ్య, ధారావత్ వినోద్, తోటకూరి రాంబాబు, మేదర రాజా, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు పంచాయతీ కార్యదర్శులకు మెమోలు జారీ

బోనకల్,జూన్ 20,(ప్రజాజ్యోతి):మండలంలోని జానకిపురం,పెద్దబీరవల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శులు కన్నెబోయిన శ్రీను,తలపుల రాములకు మండల పంచాయతీ అధికారి వివిఎస్ శాస్త్రి శుక్రవారం మెమోలు జారీ చేశారు,గ్రామ పంచాయతీ ట్యాంకరును ప్రైవేటు పనులకు ఉపయోగించినట్లు పలు వార్త దినపత్రికల్లో ప్రచురితం అవడంతో పాటు ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగం,తన విధులను నిర్వహించుటలో విఫలం కావడంతో పంచాయతీ కార్యదర్శి శ్రీను,రాములకు మెమోలు జారీ చేశారు,గ్రామ పంచాయతీ విధుల నిర్వహణలో విఫలం కావడంతోపాటు పంచాయతీ టాంకర్లను ప్రైవేటు వ్యక్తులకు, ప్రైవేటు పనులకు పంపిస్తూ వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడం,పంచాయతీ అవసరాలకు ఉపయోగించకుండా ప్రైవేటు కాంట్రాక్టర్లసిసి రోడ్ల పనులకు ట్యాంకర్ ను ఉపయోగించినట్లు మండల అధికారుల దృష్టికి రావడంతో వారికి మెమోలు జారీ చేసినట్లు ఎంపీఓ తెలిపారు. నిర్దేశించిన సమయంలో సంజాయిషి తెలపకుండా జాప్యం జరిగిన యెడల కార్యాలయం నందు గల నివేదికల ప్రకారం జిల్లా పంచాయతీ అధికారికి తదుపరి చర్యల నిమిత్తం పంపించనున్నట్లు తెలిపారు.

# రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకం

- రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివచరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి మయూరి సెంటర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా ఎక్స్టెండెడ్ ఎక్స్క్యూటివ్ సమావేశం సుమారు 300 మంది జిల్లా, అసెంబ్లీ, మండల,కార్యకర్తలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. మన పని మనం చేసుకు పోవాలని పార్టీ తన పని తాను చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిపోతే అయినా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ఏ మాత్రం రాజీ పడకుండా అనుకున్న విధముగా అన్ని వాగ్దానాలు అమలు చేసుకుంటూ పోతుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీ అదే పనిగా కాంగ్రెస్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని దాన్ని మనం గ్రామ స్థాయిలో తిప్పి కొట్టాలని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని సూచించారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ మాట్లాడుతూ...రాబోవు లోకల్ బాడీ ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించి ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలుపొందేలా కృషి చేయాలని అన్నారు. సీనియర్ల సలహాలు సూచనలతో నూతన కార్యవర్గం ముందుకు పోతున్నదని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మారుమూల ప్రాంతాల్లోకి తీసుకెళ్లి పూర్తి స్థాయిలో గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.రాబోవు ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పటిష్టంగా ఉన్న దగ్గర యువజన కాంగ్రెస్ కే అత్యధిక సీట్లు వచ్చే విధంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో కొట్లాడదామని అన్నారు.జిల్లా ఇంచార్జి దీపక్ ప్రజ్ఞ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావడానికి యువజన కాంగ్రెస్ ఒక ఫ్లాట్ ఫామ్ వంటిదని అన్నారు. కష్టపడి పని చేసే వారికి పదవులు వాటంతట అవే వస్తాయని అన్నారు. యువజన కాంగ్రెస్ లో కొత్త పాత ఏమీ లేదని ఎవరికీ ఏ సాయం కావాలి అన్నా జిల్లా ఇంచార్జి గా ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు.ప్రతి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పని చేసి మీరు చేసిన పని గుర్తు పెట్టుకునేలా చేసుకోవాలని అన్నారు. సోషల్ మీడియా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చేసిన ప్రతి పని దాని ద్వారా రాష్ట్ర నాయకులు తెలిసే విధముగా సర్క్యులేట్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, ఖలీల్ పాషా, బెజ్జం గంగాధర్, భానోత్ కొటేష్, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల మహేష్, క్రాంతి, బెల్లంకొండ శరత్,రాధాకృష్ణ, ఉతేజ్, భూక్యా భద్రం,కార్తీక్ మరియు అన్ని అసెంబ్లీ నియోజక వర్గ అధ్యక్షులు, మండల అధ్యక్షులు , యువజన కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.







## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా పూర్తి చేయాలి

- రాజేశ్వరపురం లో మంజూరు పత్రాలు పంపిణీ
- మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు



నేలకొండపల్లి, జూన్ 20 ప్రజా జ్యోతి:ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవ తో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇళ్ల ను మంజూరు చేస్తారని తెలిపారు. పదేళ్లలో ఒక్క ఇల్లు కూడ ఇవ్వలేని బీఆర్ఎస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదని అన్నారు. రాష్ట్రం ను అప్పుల పాలు చేసి వెళ్లితే...ఏడాదిలోనే ప్రగతి చేసి చూపించామని పేర్కొన్నారు. రైతుబంధు సకాలంలో వేసి రైతు కళ్ళలో ఆనందం చూస్తున్నామని అన్నారు.ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి తీరుతామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతరం జరిగే ప్రక్రియ అన్నారు. అర్హత ఉన్న ప్రతీ పేదోడికి ఇంటి ని మంజూరు చేస్తారని అన్నారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఆయన చెప్పారు.ఈకార్యక్రమంలో ఎండిఓ ఎర్రయ్య నాయకులు బొడ్డు బొందయ్య,మామిడి వెంకన్న,నెల్లూరి భద్రయ్య, వెంకటేష్,నిర్మలా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలి

- పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్ష





కారేపల్లి,జూన్ 20,ప్రజా జ్యోతి :సింగరేణి మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వెలుగు సీసీలతో సమీక్ష సమావేశాన్ని ఎంపీడీవో జి.సురేందర్ ఏపీవో కోటేశ్వరరావులు నిర్వహించారు. గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి పనుల పురోగతి ఇతర అంశాలపై పంచాయతీల వారీగా కార్యదర్శులతో పనుల విషయాల్ని అడిగి తెలుసుకున్నారు.మండలంలో 473 ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి 258 ఇల్లు పనులు ప్రారంభమయ్యాయ ని,వాటి విషయంలో తీసుకుంటున్న పనులపై సమీక్షించారు.నిరుపేద లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారికి డ్వాక్రా గ్రూపుల ద్వారా రుణ సౌకర్యం కల్పించ చేలా సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సింగరేణి మండలాలకి మంజూరైన ఐదు నర్సరీలలో మొక్కల పెంపకం సంబంధించి సోమవారం లోపు ప్రారంభమయ్యేలా చూడాలని ఆదేశించారు.అదేవిధంగా కారేపల్లి, ఉసిరికాయలపల్లి పంచాయతీలకు సంబంధించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక తుది దశకు చేరిందన్నారు.ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలకు పూర్తయిన ఏర్పాట్లు

- ఆర్టీసీలో మరో సమరశీల ఐక్యపోరాటానికి వేదిక కానున్న మహాసభలు
- అతిథులకు ప్రతినిధులకు స్వాగతం పలుకుతున్న ఖమ్మం గుమ్మం
- ఆహ్వాన సంఘం అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు
- ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక శనివారం నుండి రెండు రోజులపాటు జూన్ 21,22 తేదీలలో (నేపాల్ దేవ్ భట్టాచార్య నగర్,ఎర్రా శ్రీకాంత్ ప్రాంగణం) ఖమ్మం లోని ఐఎంఐ హాల్లో జరగనున్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర నాలుగవ మహాసభలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని, మహాసభలకు హాజరయ్యే అతిథులకు,ప్రతినిధులకు ఖమ్మం గుమ్మం సాదర స్వాగతం పలుకుతోందని ఆహ్వాన సంఘం అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి పేర్కొన్నారు.శుక్రవారం మధ్యాహ్నం ఖమ్మంలోని సిహెచ్.వి.రామయ్య స్మారక భవనంలో రీజియన్ అధ్యక్షులు గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటైన మహాసభల ఆహ్వాన సంఘం సమావేశంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ మహాసభల జయప్రదం కోసం కార్యకర్తలు, వాలంటీర్లు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు.తోరణాలు,జెండాలు,ప్లెక్సీలు, బ్యానర్లతో అలంకరణ కార్యక్రమాలు చేస్తున్నారని ఆహ్వాన సంఘం తరఫున మహాసభలకు హాజరయ్యే అతిధులకు,ప్రతినిధులకు స్వాగతం పలుకుతున్నామని ఆయన తెలిపారు.రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ ఎంపికైన ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రతినిధులందరూ మహాసభలకు హాజరవుతున్నారని, ప్రారంభసభలో ఆర్టీసీ లోని అన్ని ప్రధాన సంఘాల నుండి నాయ కులు పాల్గొంటున్నారన్నారు. ఆర్టీసీ లోని అన్ని ప్రధాన సంఘాల నాయకులు రాకతో ఆర్టీసీలో సంపూర్ణ జేఏసీ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందనే ఆశాభావాన్ని ఆర్టీసీ కార్మికులు ఆశిస్తున్నారని అందువలన ఆర్టీసీ లోని అన్ని కార్మిక సంఘాలు కార్మిక సమస్యల పరిష్కారమే ఎజెండాగా ఏకతాటిపై నిలిచి ఒకే జేఏసీగా ఏర్పడాలన్న ఆర్టీసీ కార్మికుల ఆకాంక్షలు ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాలుగవ మహాసభల వేదికగా నెరవేరుతాయని ఆర్టీసీ కార్మిక వర్గం ఆకాంక్షిస్తున్నట్టు లింగమూర్తి పేర్కొన్నారు. మహాసభల ప్రారంభ సూచికంగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు శనివారం ఉదయం పతాకావిష్కరణ చేస్తారని,మహాసభలో ప్రారంభోపన్యాసం అఖిలభారత రోడ్ రవాణా కార్మికుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మయ్య చేస్తారని తెలిపారు.ప్రారంభ సభలో వక్తలు గా సిఐటియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్,తమిళనాడు రాష్ట్ర రవాణా రంగం నాయకులు ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ జాతీయ కార్యదర్శి అర్ముగనయనార్, వర్కింగ్ ఉమెన్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎస్.వి.రమ,ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రీకాంత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్ డబ్ల్యూ ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్. సుందరయ్య,అయ్యప్ప రెడ్డి తదితరులు పాల్గొంటున్నారని,సంతాప తీర్మానాన్ని రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి.రవీందర్ రెడ్డి ప్రవేశపెడతారని లింగమూర్తి పేర్కొన్నారు.ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టల సుధాకర్ మాట్లాడుతూ మహాసభ జయప్రదం కోసం శక్తి వంచన లేకుండా కృషిచేస్తున్న ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు మహాసభలలో అనేక కార్మిక సమస్యలపై చర్చలు,తీర్మానాలు ఉంటాయని సుధాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజినల్ కమిటీ ఉపాధ్యక్షులు వి.సురేష్,ప్రచార కార్యదర్శి తోకల బాబు, ఖమ్మం డిపో కమిటీ నాయకులు వి.సురేష్, ఎం. బాబు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రెస్ క్లబ్ పరిచయ వేదిక

- ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు పనిచేయా ల్సిన బాధ్యత ఉందన్న
- ఎంపీడీవో సిలార్ సాహెబ్
- జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిదని కొనియాడిన
- ఎస్సై కూచిపూడి జగదీష్
- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయడమే జర్నలిజం
- వ్యవసాయ శాఖ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి

**తిరుమలాయపాలెం, జూన్ 20, ప్రజా జ్యోతి :** అట్టహాసంగా ప్రెస్ క్లబ్ పరిచయ వేదిక మండలంలోని ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, విశిష్ట అతిధులు, జానపద గేయాల మధ్యన అంగరంగ వైభవంగా జరిగింది. తిరుమలాయపాలెం మండలం కేశవపురం క్రాస్ రోడ్ లోని అనుష గార్డెన్స్ లో ఇటీవల ఎన్నికైన నూతన ప్రెస్ క్లబ్ కమిటీ పరిచయ వేదిక మండల ప్రెస్ క్లబ్ ప్రధాన అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా విధి నిర్వహణలో అమరులైన జర్నలిస్టులు పదముత్తుం కాంతారావు, దొనేపల్లి వెంకన్నకు మౌనం పాటిస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను సాధారంగా వేదికపై ఆహ్వానించారు. విశిష్ట అతిధుల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిలార్ సాహెబ్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టు లు పనిచేయా ల్సిన బాధ్యత ఉందన్నారు. నిజాన్ని నిర్భయంగా వెలికి తీసే జర్న లిస్టులకు ఎప్పుడు తమ మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం ఆయన ప్రెస్ క్లబ్ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారామరెడ్డి ప్రసంగిస్తూ.. జర్నలిస్టులు సమస్య పరిష్కారానికి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి పని చేయడమే కాకుండా, జర్నలిస్టులందరు ఒక సమూహంగా ఏర్పడటం ఎంతో సంతోషదాయకమన్నారు. అనంతరం ఆయన నూతనంగా ఎన్నుకోబడిన ప్రెస్ క్లబ్ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ.. జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిది అని జర్నలిస్టు బాధ్యతతో పనిచేస్తేనే నిజాలు బయటకు వస్తాయని ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా జర్నలిస్టు పనిచేస్తారని ప్రతినిత్యం ప్రజా సమస్యలపై సృజనాత్మక స్టోరీలను అందిస్తూ మరుగున పడ్డ నిజాలను బయటకు తీయడం అది ఒక జర్నలిస్టుకే సాధ్యమని ఆయన కొనియాడారు. అనంతరం వివిధ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ప్రతి జర్నలిస్టు తన ఉద్యోగాన్ని తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించితే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని జర్నలిస్టుల సమస్యలపై ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉండాలన్నారు. నూతన అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి ఒక్క జర్నలిస్టు ఐకమత్యంగా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రెస్ క్లబ్ కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు. అలాగే తిరుమలయపాలెం మండల జర్నలిస్టులకు, విలేకరులకు, జర్నలిస్టులకు నివాసానికి స్థలాలు ఇవ్వాలని అంతే కాకుండా ప్రతినిత్యం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న పత్రిక జర్నలిస్టులమైన మాకు సొంత కార్యాలయ భవనంకూడా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఈ విషయాన్ని స్థానిక రాజకీయ నాయకులుకూడా మాతోపాటు మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఎం ఏ ఓ నారెడ్డి సీతారామరెడ్డి, ఎస్సై కూచిపూడి జగదీష్, ఎంపీ ఓ సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంతా డివిజన్ నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, తెలుగుదేశం జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్, మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ఎండి సయ్యద్ ఇమామ్, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్, మార్కెట్ కమిటీ సభ్యులు జడల నాగేశ్వరరావు, పాలేరు డివిజన్ ఆత్మ కమిటీ సభ్యులు ఉప్పునూతల నాగేశ్వరరావు, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఆలస్య నాగేశ్వరరావు, భాగ్యలక్ష్మి కాటన్ మిల్ మేనేజర్ కృష్ణమూర్తి, ప్రెస్ క్లబ్ పరిచయ వేదికకు సహాయక సహకారాలు అందించిన భానోత్ రవి తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ వద్దిరాజు పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశానికి హాజరు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశానికి హాజరయ్యారు.స్థాయీ సంఘం నాలుగు రోజుల అధ్యయన యాత్ర కర్ణాటకలోని మంగళూరులో శుక్రవారం ప్రారంభమైంది,ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఛైర్మన్ సునీల్ తర్కరే అధ్యక్షత వహించారు. పెట్రోలియం,సహజ వాయువు ఉత్పత్తులు,వాటి ధరలు,వినియోగదారులకు అందుతున్న సేవలు,వాటి డిమాండ్,మరింత మెరుగైన,సత్వర సేవలు అందించేందుకు తీసుకుంటున్న, చేపట్టవలసిన చర్యలు,ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.

# మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్లాలి

- ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె విజయ కుమార్



**బోనకల్,జూన్ 20,(ప్రజాజ్యోతి) :** మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్ళినప్పుడే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె విజయ కుమార్ అన్నారు. ఎఫర్ట్ సంస్థ బాస్కో సేవా కేంద్ర వారి సౌజన్యంతో నిర్వహించిన ఉయ్ లీడ్ ప్రోగ్రాం ను గోవిందాపురం ఎల్ గ్రామంలో స్థానిక రైతు వేదిక నందు గార్లపాడు,లక్ష్మీపురం,గోవిందాపురం గ్రామాలకు చెందిన మహిళలకు నిర్వహించిన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉయ్ లీడ్ కోఆర్డినేటర్ అంబేద్కర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలో ఉన్నటువంటి మహిళలకు నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా తమ సంస్థ ఎఫర్ట్ సంస్థ భాగస్వామ్యంతో మహిళలకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా వచ్చిన సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు జెండర్ ఈక్వాలిటీ, జెండర్ సెన్సి టైజేషన్,ప్రస్తుత రాజకీయాలలో మహిళల పోషించాల్సిన ప్రముఖ పాత్ర గురించి అవగాహన కలిగించారు. జెండర్ ఈక్వాలిటీ గురించి మొదటగా కుటుంబంలో ఉన్నటువంటి పిల్లలకు అర్థమయ్యేలా తెలియజేస్తూ బాలబాలికలను సమానంగా చూసినప్పుడే పిల్లలు దాని యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటారని అన్నారు. అదేవిధంగా ప్రస్తుత రాజకీయాల్లో మహిళలకు దక్కాల్సిన రిజర్వేషన్ల గురించి తెలుపుతూ దానితోపాటు మహిళల ప్రాతినిధ్యం ఉన్నచోట ఆ మహిళ సంబంధికుల పాత్ర లేకుండా ఆ మహిళలే స్వతంత్రంగా వ్యవహరించేలా తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ప్రస్తుత సమాజంలో లింగ వివక్షకు తావు లేకుండా మగవారితో పాటుగా ఆడవారిని కూడా ప్రోత్సహించినట్లయితే మగవారితో పాటుగా అన్ని రంగాలలో మహిళలు రాణించే అవకాశాలు ఉన్నాయని ఆ విధంగా మహిళాభివృద్ధి జరిగినప్పుడే దేశం అన్ని రంగాల్లో పరిపూర్ణ అభివృద్ధి సాధిస్తుందని తెలియజేశారు. సంస్థ బాధ్యులు ఎం కరుణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా గ్రామస్థాయిలో ఉన్న మహిళలకు తమ సంస్థ ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ స్వచ్ఛంద సేవకురాలు డా లక్ష్మీకాంతమ్మ, అరుణ, రాణి, లాల్ బి ఉష,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మహాసభ తీర్మానాలు

- జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వర్లు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఖమ్మం యొక్క 127వ మహాజనసభ 20 06 2025 శుక్రవారం మ 1:00 గంకు,ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన బ్యాంకు ప్రధాన కార్యాలయం టీఎస్ ప్రసాద్ సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసి నిర్వహించుట జరిగినది.ఈ మహాజనసభ నందు గత మహాజనసభ తీర్మానాలను ధ్రువీకరించి గత సంవత్సరపు వార్షిక నివేదికను, 31.03.2025 వరకు ఐన ఖర్చులను, 2024–25 సంనకు వచ్చిన లాభములను కేటాయింపులు చేయుట,ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో అందిస్తున్న సేవలకు అనుగుణంగా బ్యాంక్ బైలాను సవరించిన విషయాలనీటిని మహాజన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినారు.ఈ మహాజన సభ నందు చరిత్రలో ఎన్నడు లేని విధంగా 2024–25సం.వచ్చిన లాభములలో సంఘములు బ్యాంకు నందు పెట్టిన షేర్ క్యాపిటల్ పై 6% వడ్డీ చెల్లించుటకు తీర్మానం చేయుట జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సీఈఓ యన్. వెంకట ఆదిత్య , ఖమ్మం జిల్లా డి.సి.ఓ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి. సి. ఓ , జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, మార్క్ఫెడ్ అధికారులు,పాలకవర్గ సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షులు, సహకారేతర అనుబంధ సంఘ అధ్యక్షులు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశాలతో శరవేగంగా 'విద్యుత్ పనులు

- గ్రామ అభివృద్ధి లక్ష్యం గోబ్రియా నాయక్





**నేలకొండపల్లి, జూన్ 20 ప్రజా జ్యోతి :**రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో విద్యుత్ సమస్యలు యుద్ధప్రాతిపధికన పరిష్కరించారు. ఇటీవల మండలం లోని మంగాపురంతండా గ్రామానికి వచ్చిన మంత్రి శ్రీనివాసరెడ్డి కి స్థానికులు విద్యుత్ సమస్యలను వివరించారు. స్పందించిన మంత్రి వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు గ్రామంలో విద్యుత్ పనులు ప్రారంభించారు. కిందకు వేలాడుతున్న ప్రజా అవసరాల మేరకు పక్కకు ఒరిగిన స్థంభాలను సరి చేయటం, కొత్తగా స్థంభాలకు వైర్ ను లాగటం లాంటి తదితర పనులను శర వేగంగా చేపట్టారు. ఈ సందర్భంగా భూక్య గోబ్రియా నాయక్ మాట్లాడారు... తమ సమస్యల ను మంత్రి దృష్టికి .తీసుకెళ్లగా స్పందించిన శ్రీనివాసరెడ్డి వెంటనే పనులు చేయించినందుకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ సీత్యా, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, విద్యుత్ అధికారి నాగేశ్వరరావు భూక్య సాయి, తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాన రికవరీ టెక్నీషియన్ "మంద నాగేశ్వరరావు" కు ఘన సన్మానం

- 25 సంవత్సరాలుగా ఖమ్మం నేతనిధి కి సేవలు
- మానవసేవే... మాధవసేవ
- ఐ టెక్నీషియన్: మంద నాగేశ్వరరావు





**కూసుమంచి, జూన్ 20 (ప్రజాజ్యోతి ):** ఖమ్మం మంచి కంటి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఖమ్మం నేతనిధి బాధ్యతలు చిలుకపాటి హనుమంతరావు, పగడాల నాగేశ్వరరావు మరియు వెల్లంకి వెంకటేశ్వరరావు, వల్లి శెట్టి వెంకట నరసయ్య, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం కన్వీనర్ శ్రీమతి పారుపల్లి ఝాన్సీ, బోడిపూడి విజ్ఞాన కేంద్రం మేనేజర్ వై శ్రీనివాసరావు, జన విజ్ఞాన వేదిక బాధ్యులు వి.మోహన్, వీరభద్రరావు, తెలంగాణ పెన్షనర్స్ అండ్ ఆల్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపిచంద్ మరియు మచ్చా రంగయ్య ల సమక్షంలో నేత్ర, అవయవ, శరీరదాన అవగాహన సదస్సు జరిగినది. ఇందులో భాగంగా నేతదానం అవయవదానం మరియు శరీరదానాల గురించి విస్తృతమైన అవగాహన చర్చ జరిగినది. ఈ సందర్భంగా పాల్గొన్న సభ్యులు నేతదాన శరీర దాన అవయవ దానాలకు ముందుకు వచ్చి వారి అంగీకార పత్రాలను ఇవ్వడం జరిగింది. గత 25 సంవత్సరాలుగా ఖమ్మం నేత్రనిధి సంస్థకు నేత్రదాన రికవరీ టెక్నీషియన్ గా సేవలను అందిస్తున్న మంద నాగేశ్వరావు సేవలను కొనియాడుతూ నాగేశ్వరావును ఘనంగా సన్మానం చేయడం జరిగింది. గత 25 సంవత్సరాలుగా ఖమ్మం నేత్రనిధి వ్యవస్థాపకులు రాయపుడి అనంత పద్మనాభం సహకారంతో సంస్థ అభివృద్ధి కోసం సేవలు మొదలు పెట్టిన మంద నాగేశ్వరరావు సంస్థ మనుగడకు రెండు తెలుగు రాష్ట్రాలలోని అనేక ప్రాంతాలలో నేత్రదాన సేకరణకు వెనకంజ వేయకుండా తన కుటుంబాన్ని, సమయాన్ని, ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా రాత్రనకా, పగలనకా సంస్థ అభివృద్ధి కోసం సుమారు 7000 పైచిలుకు నేత్రాలను సేకరించారు. కావున నేత్రనిది యాజమాన్యం నాగేశ్వరరావు సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి సన్మానించిన సంస్థ యాజమాన్యానికి, సహ సిబ్బందికి, తోటి మిత్రులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నేత్రనిధి సిబ్బంది పోరండ్ల హరి ప్రసాద్, ఇనుపనూరి అంబేద్కర్ మరియు లావణ్య ప్రవీణ్ నాయక్, మరియు ఇతర రిటైర్డ్ పెన్షనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 09 న జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి

- చలమాల విఠల్ రావు : సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు



**పెనుబల్లి, జూన్ 20 (ప్రజాజ్యోతి):** జూలై 09 న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు కార్మికులకు పిలుపునిచ్చారు.గురువారం రోజున స్థానిక వి.ఎం. బంజర్ రింగ్ సెంటర్ నందు సిఐటియు మండల కమిటీ జనరల్ బాడీ సమావేశం మండల అధ్యక్షులు తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చలమాల విఠల్రావు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తున్నది తప్ప కార్మికులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని విమర్శించారు. కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు లేబర్ కోడ్ ల ద్వారా కాలరాయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పనిని 12 గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేశారని విమర్శించారు. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికొద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి బిజెపి ప్రయత్నిస్తుందని తెలియజేశారు. మోదీ అధికారంలోకి వచ్చిన నుండి కార్పొరేట్ లకు 16 లక్షల 35 వేల కోట్లు మాఫీ చేశారని విమర్శించారు. కావున కార్మికులు ఐక్య పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన జూలై 09 దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు వివిధ యూనియన్ బాధ్యులు గుడిమెట్ల బాబు, మిద్దె స్వామి, అన్నపరెడ్డి లక్ష్మయ్య, జి. వెంకటేశ్వర్లు, కొప్పుల గోవిందరావు, బుడ్డియ్య, దొంతు మాధవ, చందు, కడియం రాజు, ధనలక్ష్మి, కృష్ణ, కాకా సుజాత, రాజకుమారి, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు

- టి జి ఏ ఎన్ బి డైరెక్టర్ సందీప్ శాండిల్య




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో టి జి ఏ ఎన్ బి డైరెక్టర్ సందీప్ శాండిల్య అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా హైదరాబాదు నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ అధికారులతో తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో టి జి ఏ ఎన్ బి డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది జూన్ 26వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని జూన్ 20 నుంచి 26 వరకు వారం రోజుల పాటు రాష్ట్రా, జిల్లాల స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు, మాదక ద్రవ్య రహిత జీవనం కోసం యువతను, విద్యార్థులకు భాగం కల్పించడం, యోగా, ధ్యాన కార్యక్రమాలు, ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సెమినార్లు, వర్క్ షాప్ లు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు, చిత్రలేఖన పోటీ, వ్యాసరచన పోటీలు, సైకిల్, బైక్ ర్యాలీలు వంటి కార్యక్రమాలునిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు.ప్రస్తుత పరిస్థితులలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, దానివల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని అన్నారు . విద్యాలయంలో డ్రగ్స్ రహిత వాతావరణాన్ని నెలకొల్పడానికి తమ సహకారం ఎల్లవేళలా అందజేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం అనేది వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబం, సమాజం, దేశం పైన కూడా ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకో కుండా నైతిక విలువలు, సరైన జీవన శైలిని అలవర్చుకొని ఉజ్వల భవిష్యత్తుకు,విద్య పురోగతి వైపు చైతన్యవంతం కావాలని విద్యార్థులకు సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో తీసుకుంటున్న కార్యక్రమాలు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఈ సందర్భంగా వివరించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు ,సిఐ స్వామి పాల్గొన్నారు.